

# ఇది కథ కాదు

"మూర్తీ, మీ ఆవిడ చావు బతుకుల్లో ఉందట. వెంటనే నిన్ను హాస్పిటల్‌కి రమ్మని టెలిఫోను చేశాడు మీ ఇంటి పక్క బెనర్జీ" అన్నాడు ఆఫీసరు నా సీటు దగ్గర కొచ్చి.

అలాగే అచేతనంగా ఉండిపోయాను. కాస్సేపు నా మీద నాకే కంట్రోలు తప్పి పోయింది.

మళ్ళీ ఒకసారి వివరాల కోసం ఆఫీసర్ని అడిగితే, అంతకన్న తనకా అవతలి వ్యక్తి చెప్పలేదన్నాడు. నన్ను వెంటనే వెళ్ళమని తన సీటులోకి పోయాడు.

పక్క సీట్లలో ఉన్న జేమ్సూ, సో..., పాటక్, ఆరుముగమూ ఏం జరిగిందంటూ చుట్టుముట్టారు.

ఏం చెప్పాలోకూడా తెలీకుండా ఉంది.

కడ కెలాగో చెప్పాను.

"ఆడవాళ్ళకి జబ్బు లేని రోజంటూ సంవత్సరంలో ఒక్కటైనా ఉందా? మా ఆవిడా ఏదో కొంప మునిగిందంటూ హాస్పిటల్‌కి చాలా సార్లు పరుగెత్తింది లేవోయ్. అది సరేకాని, ఈ వేళ కాపిటల్‌లో మాంచి ఇంగ్లీషు ఫిల్మ్ ఉంది. దాన్ని నీ పేరుమీదే చూసి తీరాలి" అంటూ జేమ్సు తన కిష్టం వచ్చిన వన్నీ చెప్పుకు పోతున్నాడు.

"మరి ఈ వేళ రమ్మీ ప్రోగ్రామ్ ఏం చేశావు?" అంటూ సోమనాథే పట్టుకున్నాడు.

చేతులు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. గబాగబా ఫైల్సు మూసేశాను.

తిన్నగా హాస్పిటల్‌కు వెళ్ళాను.

అక్కడ సరళ గురించి వాకబు చేశాను.

ఇంటెన్సివ్ కేర్ థెరపీ వార్డులో స్పెషల్ రూమ్‌లో పెట్టారన్నారు. అక్కడికి నడిచాను.

అక్కడే మా ఇంటి పక్క నాలాగే అద్దెకుంటున్న మరో ఉద్యోగి బెనర్జీ, అతని భార్యా ఉన్నారు.

నన్ను చూసి మొదట్లో బెనర్జీ ముఖం అదోలా వెల్లబడిపోయింది.

## జి. నరసింహామూర్తి

ఏం జరిగిందని అడిగాను.

బెనర్జీ ఒక నిట్టూర్పు వదిలి తల వాల్చుకున్నాడు.

అతని కళ్ళద్దాల వెనకనించి కోపంగా కనిపిస్తున్న కళ్ళూ, వాటిలోని తీవ్రతా, ఆ తీవ్రత చాటున ఉన్న దయా నన్ను అలాగే నిలిపివేశాయి.

బెనర్జీకి ఎక్కువ కోపం వచ్చినా, ఎక్కువ దుఃఖం వచ్చినా మాట్లాడలేడు.

"మీ ఆవిడ ఒంటిమీద కిరసనాయిలు పోసుకుని నిప్పెట్టుకుంది" అంది బెనర్జీ భార్య.

మళ్ళీ అవే మాటలు నాలో [illegible] కొన్ని క్షణాలు.

సరళ ఆత్మహత్య చేసుకోవాలనుకుందా? ఎంత ఘోరం! నే నలాగే బిగుసుకుపోయాను.

ఏదో పనిమీద బెనర్జీ భార్య మా పోర్షన్‌కి వెళ్ళిందట. ఎంత పిలిచినా తలుపు తెరవకపోతే కంగారుపడి అందర్నీ పిలిచిందట. కడకు ఒకకుర్రాయిని దొడ్డి గోడమీదించి ఎక్కించి చూసి రమ్మంటే, లోపల గదిలో కాలి పడి ఉన్న నా భార్యను చూసి వెంటనే పెరటి తలుపు తీసి చూసింది చెప్పగా అంతా వచ్చి తలుపులు పగలగొట్టి ఆమెను హాస్పిటల్‌కి తీసుకొచ్చారట.

బెనర్జీ భార్య జరిగిందంతా చెప్పింది.

ఆమెతో నా పదేళ్ళ కూతురుంది. రెండేళ్ళ పిల్ల ఏడుస్తూ బెనర్జీ చేతుల్లోంచి నా మీదికి వాలింది. ఏడేళ్ళ బాబు స్కూల్లో ఉన్నాడు అనుకుంటా.

సరళ పిచ్చి మనిషి కాదు.

ఏడో నెల గర్భిణి.

ఇంత అన్యాయం అవుతుందని ఎప్పుడూ అనుకో లేదు.

నేను వాళ్ళందరి మధ్యా ఏదో [illegible]

FOR YOUR SURE SUCCESS READ
SANYASIAH & RANGANADHACHARY'S
(Q & A) ENGLISH MEDIUM - B.A. & B.Com.,
MADE EASY SERIES
MACRO ECONOMICS 12.00
MICRO ECONOMICS 12.00
GENERAL ECONOMICS 15.00
ECONOMIC & COMMERCIAL GEOGRAPHY 12.00
BUSINESS ORGANISATION 12.00
INDIAN ECONOMICS 16.00
N.B. ● NO V.P.P. SYSTEM.
● POSTAGE FREE FOR PRE-PAID ORDERS
PUBLISHERS
బుక్ ఎంటర్‌ప్రైజెస్
విజయవాడ-520002
SAVITA

enchanting
Lakmex
BRA



విజేతలు :
లాల్ వాణీ ఎంటర్‌ప్రైజెస్,
మల్లాన్ బజార్ (ఇంటర్ బాగ్)
హైదరాబాద్ ; ఫోన్: 52087

డీలా తరిచి తరిచి చూస్తున్నారు. ఇలా ఎందుకు చూస్తున్నారు? ఇదంతా ఏమిటి? నా గురించి అంతా తెలిసి పోయిందా?

కొంత దూరంగా వెళ్ళి వచ్చి గుచ్చి గుచ్చి చూస్తున్నారు. ఏవేవో నెమ్మదిగా మాట్లాడుకుంటున్నారు. ఎంత నిబ్బరంగా ఉండాలన్నా కుదరకుండా ఉంది.

లోపల కెళ్ళి సరళను చూడాలనుంది. ఆమెతో ఒక్కసారి మాట్లాడా లనుంది. కాని ఆ గదిలోకి డాక్టర్లూ, సిస్టర్లూ తప్పించి ఇంకెవరూ వెళ్ళడానికి పర్మిషన్ దొరికేటట్టు లేదు.

నిమిషాన్నికూడా భరించలేను. ముళ్ళమీద నిలబడి ఉన్నట్టుంది. ఒక పక్క నా చేతిలో బిడ్డ ఏడుస్తూంది.

జెసర్జీ భార్య మా పసిపిల్లని తీసుకోబట్టి లేక సతమతమై పోతూంది. పిల్ల ఆకలేసి పాల కోసం కొట్టుకుంటున్నది.

అరగంట గడిచింది. ఇంకా ఎంతసేపు ఇలా ఎదురు చూడాలో తెలియదు.

ఈ పిల్లలకోసమైనా నా భార్య బతకాలి. ఆమె బతికి తీరాలి.

జెసర్జీని, అతని భార్యనూ పిల్లల్నీ తీసుకుని ఇంటి కెళ్ళమని పంపించేశాను.

ఇంతలో ఒక పంజాబీ డాక్టరు బయటి కొచ్చాడు. అతన్ని నేను చాలా సార్లు చూశాను. పేరు డాక్టర్ నరేంద్రసింగ్ అని తెలుసు.

నా ఆతురతా, నా ముఖంలో గోచర మవుతున్న కల్లోలమూ కనిపెట్టి "ఆమె కేమవుతారు మీరు?" అనడిగాడు.

చెప్పాను.

డాక్టరు నన్ను తనచూపులతో కోశాడు కాసేపు.

ఎందు కలా చూస్తాడు! నా మీద సానుభూతి చూపించవలసిన ఈ మనుషులంతా నన్నో నిందితుడిలా చూస్తున్నారు. ఈ చూపులతో నన్ను శిక్షిస్తే సరిపోతుందా? ఆమె ఆత్మహత్యా ప్రయత్నానికీ—నాకూ పెద్ద కారణం ఉందని వీళ్ళు గుర్తించిన గొప్ప సత్యమా?

డాక్టర్ నన్ను తన రూమ్‌లోకి తీసుకెళ్ళాడు.

"టేక్ యువర్ సీట్" అన్నాడు.

నేను అలాగే నిలబడిపోయాను.

పక్కనున్న టాప్ దగ్గర చేతులు కడుక్కుంటూ "మీ భార్య చనిపోవాల నెందుకు ప్రయత్నించిందో తెలుసా?" అని ప్రశ్నించాడు.

"అది ఏమిటో తెలిస్తే, ఇంత ఘోరం జరగనిచ్చే వాణ్ణా?" అని తిరిగి ప్రశ్న వేయాలనుకున్నాను. కాని, అలా అడిగితే డాక్టరు మనస్సు నొప్పించడ మవుతుందని ఊరుకున్నాను.

అతని ప్రశ్నకు సమాధానం రాకపోవడంతో చేతులు కడుక్కుంటున్న వాడల్లా ఆగిపోయి, ప్రశ్నార్థకంగా నా కళ్ళలోకి చూశాడు.

తెలియదంటూ తల అడ్డంగా తిప్పాను.

డాక్టరు చేతులు కడుక్కోవడం అయిపోయింది. టవల్ తో చేతులు తుడుచుకుంటూ "కాదు, మీకు తెలుసు. దీని కంతకూ కారణం మీరేనని అంతా అంటున్నారు" అన్నాడు.

కోర్టులో లాయరు వేసే ప్రశ్నలతో నన్ను క్రాస్-ఎగ్జామినేషన్ చేస్తున్న డాక్టర్ మీద కోపం వచ్చినా దిగమింగుకున్నాను.

ప్రయివేటు హాస్పిటల్ గనుక సరిపోయింది. అదే గవర్నమెంటు హాస్పిటలయితే మెడికో లీగల్ గొడవలతో నన్ను పీక్కు తినేవాళ్ళు.

"మీలాంటి మనుషు లున్నంతవరకూ మా కీ దారుణమైన కేసులు రాక తప్పదు" అన్నాడు డాక్టర్ విసుగ్గా.

నాకు చిర్రుమంది.

"అసలు సంగతేమిటో చెప్పకుండా ఎందు కీ మాటలు! మీకు కావలసింది ట్రీట్మెంటు [illegible] చెయ్యడానికి కావలసిన డబ్బు."

డాక్టరు ఖిన్నుడయిపోయాడు.

ముఖం ఎర్రబడింది.

నా ముఖంలోకి అలాగే చూశాడు.

కళ్ళు దించుకున్నాడు.

తన మూడ్ మార్చుకున్నాడు.

"యు హావ్ మిస్టేకెన్, మై డియర్ ఫ్రెండ్" అన్న మాటలు అస్పష్టంగా వినిపించాయి.

లేనిపోని ఉదారతతో, అనవసరమైన ఇబ్బందుల్లో పడకూడదనే ఉద్దేశంతో కాబోలు "అయామ్ సారీ, మీ రివ్వవలసిన ఎడ్మిషన్ ఫీజులో రెండు వందలు మాత్రమే ఇచ్చారు" అన్నాడు.

"ఎవ రిచ్చారు?" అడిగాను.

"యువర్ ఫ్రెండ్ జెసర్జీ అనుకుంటా."

జెసర్జీ నా మీద ఎంత సానుభూతి చూపించాడు!

"ఇంకొక రెండు వందలు బాకీ ఉంది. ఇకపోతే, మీ మిసెస్‌కు సెవెంటీ పర్సెంట్ బర్న్స్ ఉన్నాయి. చాలా సీరియస్ కేసు. మా దగ్గరున్న మందులే కాకుండా, మీరు కొన్ని కొనవలసి ఉంటుంది. అంతేకాకుండా ట్రీట్మెంటుకి అడ్వాన్సుగా కొంత డబ్బు కట్టాలి. రెడీయేనా?" చాలా ఇబ్బందిగా అడిగేశాడు.

"ఓ. కే" అన్నాను ఉక్రోషం కొద్దీ.

"అయితే, మీరు కౌంటర్ దగ్గర కెళ్ళండి" అంటూ డాక్టర్ టెలిఫోను డయల్ చేస్తుండగా నేను బయటకు వచ్చేశాను.

తిన్నగా కౌంటర్ దగ్గర కెడితే అడ్వాన్సు అయిదొందలూ, ఎడ్మిషన్ బాపతు రెండొందలూ—మొత్తం ఏడొందలు కట్ట మన్నారు.

ఆ మాట వినగానే ముచ్చెమటలు పోశాయి. పిచ్చెక్కినట్లయింది. నా ఆందోళన కనబడనివ్వకుండా, ఇప్పుడే వస్తానని వెనక్కు తిరిగాను.

ఏం చెయ్యాలో తోచక, ఆలోచించుకుంటూ వరండా రూమ్ వేపు నడుస్తున్నాను.

డబ్బు. డబ్బు కావాలి. ఏడొందలు ఎక్కణ్ణుంచి తేను? చేస్తున్నది గుమాస్తా ఉద్యోగం. ఇంటికి టెలిగ్రామ్ ఇవ్వడమా? ఇంటి దగ్గర మాత్రం ఏముంది? ఇన్ని సంవత్సరాల ఉద్యోగంలో తల్లి దండ్రులకు కాని పంపలేదు సరికదా ప్రమాదాల్లో ఉన్నానని అబద్ధపు టెలిగ్రాములు సృష్టించాను. వందల కొద్దీ డబ్బు రప్పించుకుని సారా కొట్లలో పోశాను. సారా సముద్రంలో మునిగి తేలాను.

సరళ ఉన్న ఆ రూమ్‌లోకి అడుగు పెట్టాను.

నన్ను నన్ను ఎగాదిగా చూసింది. ఏదో అర్థాలను కుంటి, సరళ ముఖంలోకి చూసింది. ఆమె చూపుల నిండా జాలి. సాహస్యించకుండా బయటికి వెళ్ళి పోయింది.

సరళ నాప్పు బతుకుల్లో ఉంది. ఆమెను బతికించే డాక్టరు ప్రయత్నం-మరి దేవుడు? వాడు ఆ సమయంలో ఎందుకో దేవుడు గుర్తు కొచ్చాడు.

సరళను పెత్తడిక్ ఇంట్రావీనస్‌గా ఇస్తున్నారు.

ఆమె కళ్ళు ఏవో దిక్కులు లోలో వెతుకుతున్నాయి.

ప్రాణంలేని కళ్ళు మూసుకొని ఉంది.

ముఖం నిండా కాలిన మచ్చలు ఉన్నాయి. ఆ పొక్కులు చాలా మటుకు చితికిపోయాయి.

పక్కనే ఉన్న కుర్చీలో కూర్చున్నాను.

ఆమె కళ్ళు తెరుస్తుందేమోనని ఆశగా అలా ముఖంలోకి చూశాను. మామూలు స్పృహ స్థితిలో లేదు.

ఆమె మీద కప్పిన తెల్లని దుప్పటిని కప్పి ఉంది. ఆమె తెల్లని శరీరమంతా నల్లటి బొబ్బలతో భయంకరంగా ఉంది. ఒక్కో చోట చర్మం లేచిపోయి వేలాడుతూంది. శరీరం మీద పెట్టిన మచ్చలు.

అబ్బా! చూడలేను. ఈ ఘోరం చూడలేను. మనసు విలవిల్లాడింది. ఆ ఆకారాన్ని నన్ను వెక్కిరిస్తూంది. ప్రశ్నలతో నిలువునా చీల్చడం ప్రారంభించింది.

చాలా సేపయింది.

సరళ నెమ్మదిగా కళ్ళు తెరిచింది.

"సరళా!" పిలిచాను.

నన్ను చూసింది.

ఆమె కళ్ళ వెంట కన్నీళ్ళు నిలిచాయి. ఆ కన్నీళ్లే ఆమె మనసులో ఉన్న మాట నాకు విప్పి చెప్తున్నాయి.

ఏమీ ఎరుగని అమాయకుడిలా ఇక నటించలేను. ఆ చూపే పెళ్లున విరుచుకున్న దూళాన్ని అనుభవించుకుంటూ ఉండిపోయాను!

"ఇంత పనిచేసావు ఏమిటి? ఎన్నిసార్లు అనుకున్నా ఎందుకు ఇన్నిచేసావు, సరళా?"

ఆమె మాట్లాడలేదు. ఇకనాడో ఏమని మాట్లాడుతుంది-ఇన్ని సంవత్సరాలుగా నా మంచిని కోరుతూ వేదనపడుతూనే ఉంది. అర్థమైనా కూడా ఉంది. పిల్లల ముఖం చూసి అయినా ఆ అలవాట్లను మానుకోలేదు. ఆమె చేయుకలను త్రాగుడు ఉసూ, భరించలేనన్ని ఇబ్బందులను భరించింది. ఇన్నేళ్ళనుండి కుటుంబాన్ని పోషిస్తూ, ఓపికగా నా సంసారాన్ని నడ్పింది. స్నేహితులతో కలిసి తాగుతూ, వాళ్ళ తాగుడికి ఖర్చు చేస్తూ ఉన్నదంతా పోగొట్టుకున్నాను. ఆమెన్నా, కన్న పిల్లలకూ కడుపు నిండా తిండి లేకుండా, కట్ట బట్ట లేకుండా నాశనం చేసేశాను. అయినకాడల్లా అప్పులు చేసి అందరి నోట్లోనూ పడ్డాను. అటల్లో వాడాను. మోసాలు చేశాను. నా సంసారం ధ్వంసమై పోతున్నా పట్టించుకోకుండా చేసిన అప్పులతో తప్ప తాగాను. ఆకలి కడుపులతో నా కోసం ఎదురు చూస్తున్న చూపే పరాభవమే లక్ష్యం కాలేదు. ఏదోసాకుతో కొట్టాను. ఖాళీ కడుపులతో, కళ్ళతో ప్రాణాలు పెట్టుకుని ఎప్పుడూ ఏదో ఒకటి అందుతుందని ఎదురుచూస్తున్న పిల్లలు. ఇప్పుడిలా ఆమె మీద పడి నా కాముకత్వం తీర్చుకుంటూ రాక్షసుడిలా ప్రవర్తించాను. నా దుర్వ్యసనాలు కారణంగా ఆమె కడుపుకి కాస్త తిండి పెట్టలేక పోయాను. నేను చేసిన దారుణాల వల్లే ఎన్నో కష్టాలు పడుతున్న ఒక స్త్రీ జీవితం మీద విరక్తితో ఈ పని చేసింది. ఇంకా ఏమీ తెలియని గిల్టీగా ఎలా నటించగలను?

సరళ ఆర్తి గుర్తు కొచ్చింది.

ఆమె కంటనీరు కురుస్తూ ఉంది. నేను నమ్మని ఉన్నాను. ఏవో ఆలోచిస్తూ నా పాదాల దగ్గర కూర్చుంది.

పిల్లల్ని వదులుకోలేని తల్లి గుండె.

భర్త దుర్మార్గాలను భరించలేని నిస్సహాయత.

ఇవి రెండూ బాధ్యత—మరో పక్క విరక్తి.

అంతేకాక చిన్నప్పటి నుండి ఎన్నో ఇక్కట్లు పడింది. కాని దాన్ని తెలుసుకో లేని భర్త చూపిస్తున్న నిరాదరణ! అంతులేని నిరాశ... మోసం.

ఇంతకన్నా ఇంకేమి కావాలి!

ఆత్మహత్య !!! —

"సరళా! నిన్ను బతికించుకుంటాను."

"ఇప్పుడు, మీరు హాయిగా బతకండి" అంది.

నేను మాట్లాడలేను.

ఆమె ఏదో చెప్పాలని ప్రయత్నిస్తోంది. డాక్టరు పిలిచాడు.

"నిన్ను బతికించుకుంటాను, సరళా" అంటూ లేచాను.

"పోయి రండి. మళ్ళీ వెళ్ళిపోవద్దండి" అంది.

కాని, నేను ఆమె నెలా వెళ్ళనివ్వను?

ఆమెలో నిర్లిప్తత నన్ను భయపెడుతోంది.

సరళ కళ్ళతో నా మొహంలోకి చూసింది.

ఏమిటని అడిగాను.

జాలి కళ్ళతోనే 'మీరు తినలేదు' అన్నట్టు సైగ చేసింది.

ముందుకి వంగాను.

ఆమె మెడలో మిగిలి ఉన్న ఆ మంగళసూత్రాన్ని తీసుకోమంటూంది?

వద్దన్నాను.

ఆమె ఏడ్చింది, తీసుకోమంది.

నేను కట్టిన మాంగల్యం చేతికి ఇచ్చింది.

ఆమె చేతిలో కొత్త అనందం కనిపించింది.

డబ్బు రావాలి. ఆమెదానికి మాంగల్యం పొరపడింది. వెళ్ళిపోయి దానిని అమ్మేశాను. ఇంకా నాకు డబ్బు కావాలి. స్నేహితుల్లా నటిస్తూ నా సొమ్ముతో తిన్న వాళ్ళెవరూ నాకు సహాయం చేయలేదు.

భార్య చావు బతుకుల్లో ఉంది. పిల్లలు అనాథుల్లా ఏడుస్తున్నారు. కనిపించిన వాళ్ళందర్నీ సహాయం వేడుకున్నాను. కాని, నా ప్రవర్తన తెలిసిన తర్వాత ఎవరు సహాయం చేస్తారు! నేను చేసిన అప్పులు నా ముందు వికటాట్టహాసం చేస్తున్నాయి.

ఇంటికి తిరిగి వస్తుంటే అప్పుల వాళ్ళు చుట్టు ముట్టారు.

నా భార్య పరిస్థితి చెప్పాను.

"మాకంతా తెలుసు. నువ్వు ఏ పెళ్ళాం మీద కిరసనాయిలు పోసి తగుల బెట్టి ఏమీ ఎరగనట్టు ఆఫీసు కెళ్ళి వస్తూంటావు తెలిస్తే సమస్యేం కాదు" అన్నాడు వాడికి తోడు మరొకడు.

"పిల్లల్ని కూడా అనాథల్ని చేయాలనుకోవటం లేదా?" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"అవును. ఆ తాగుబోతు వెంకటారావు పిల్లల్ని పెళ్ళాన్ని కిరసనాయిలు పోసి తగలబెడితే అనరు నాయనే చేయమని" అన్నాడు అగర్వాల్.

"ఇదిగో, మీ గొడవ మాకెందుకు? డబ్బు తీసుకున్నవాడే తిరిగి ఇవ్వనట్టాలి పోలీసుల కప్పగించవలసి వస్తుంది" అంటూ గట్టిగా చెప్పి వెళ్ళిపోయారు.

లోకం నన్ను హేళన చేస్తోంది.

ఒక పక్క భార్య — మరో పక్క పిల్లలు.

అంతా అంధకారం — అపకారం, అవమానం.

ఉప్పుపోసినా నన్ను చీల్చి చెండాడుతున్నాయి.

భరించలేను. నాలో అంతర్మథనం ప్రారంభం.

అంతే — నా భార్య మాంగల్యం అమ్మగా వచ్చిన డబ్బుతో తాగగలిగినంత తాగేసి, ఆ రాత్రంతా ఎక్కడ పడుకున్నానో నాకే తెలియదు.

పొద్దున్న ఇంటికెళ్ళాను.

పిల్లలు జీవచ్ఛవాల్లా ఉన్నారు.

రాత్రంతా ఎక్కడ పడుకున్నానో జీవచ్ఛవానికి తెలిసి ఉండదు. దేవుడిలాంటి జీవచ్ఛవానికి నా మీద కోపం వచ్చింది. బాగా తిట్టాడు. 'వెళ్ళి నీ భార్యను చూసిరా, మూర్ఖుడా!' అన్నాడు.

కాని, ఎక్కడికి వెళ్ళను? హాస్పిటల్‌కెళ్ళి విడిచి డబ్బు కావాలి. అది లేకుండా వెళ్ళినా అను వెళ్ళక పోతే వాళ్ళు మామూలుగా వ్యవహరించే లేదుగనక నేను వెళ్ళినా ఉంటే చేయగలను. అలాగైనా ఆమె బతికితే బతకవచ్చు అని. మూడు రోజులు తప్పించుకుని తిరిగాను.

కాని, తిండి లేక్కలా లేకుండా ఎంతకాలం తిరగ గలను? నా దగ్గర ఉన్న, తాగిపోయిన స్నేహితులు ఉన్న వాడవరైనా కనిపిస్తాడేమోనని ఊరు చివర పాడు దుకాణం దగ్గర కూర్చున్నాను.

నన్ను వెదుక్కుంటూ అక్కడికి జీవచ్ఛవం వచ్చాడు.

ఇంటికెళ్ళాను, ఏమీ కారుతూ, భరించరాని దృశ్యం గాని కళ్ళు నాసరతో పడి ఉన్న నా భార్య శవం ముందు పడిపోయాను. ✱

